



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 29, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# సీఎంకు ఆధారాలు ఎలా చేరాయి?



## ఏ చట్టం కింద చేరాయో ప్రభుత్వం, సిట్ చెప్పలేదు

ఎవరు.. ఎప్పుడు.. ఎలా ఇచ్చారన్నది మిస్టరీయే.. ఎవిడెన్స్ లీకేజీపై తెలివిగా వ్యూహాత్మక మౌనం

రోహిత్‌రెడ్డే ఇచ్చి ఉండవచ్చనే వాదనకు ఆధారాల్లేవు.. నిరూపితమయ్యే వరకు నిందితులు తప్పు చేయనట్లే

కుట్రదారులనే ప్రచారం నిందితుల హక్కులకు భంగం.. పోలీసులు చట్టవిరుద్ధంగా వెళ్తే మా జోక్యం తప్పదు

ఎమ్మెల్యేల కొనుగోలు బేరసారాల కేసులో హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

## వెలువడిన తీర్పు కాపీ.. కేసు దర్యాప్తు సీబీఐకి బదిలీ

హైదరాబాద్, డిసెంబరు 28 : ఎమ్మెల్యేల కొనుగోలు బేరసారాల కేసు తీర్పులో హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. 'ఈ కేసుకు సంబంధించి ఆధారాలు, మెటీరియల్.. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎలా చేరాయని ప్రశ్నించింది. వీటిని ఎవరు, ఎప్పుడు, ఎలా అందజేశారన్న అంశం ఇప్పటికీ మిస్టరీగానే ఉందని తెలిపింది. "ఏ చట్టం ప్రకారం, లేదా ఏ నిబంధనల ప్రకారం ఆధారాలు మొత్తం ముఖ్యమంత్రికి చేరాయో సిట్ గానీ, ప్రభుత్వం గానీ వివరించలేదు. దీని వెనుక ఉన్న థియరీ ఏమిటోతెలియదు. ఈ కేసులో ఫిర్యాదుదారైన ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డియే ఆధారాలను సీఎంకు ఇచ్చి ఉండవచ్చు అనే వాదనకు నిరూపణ లేదు" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. అసలు.. డిఫ్యాక్టో కంప్లైనెంట్ అయిన రోహిత్‌రెడ్డికి ఏ దశలో, సీఆర్పీసీలోని ఏ సెక్షన్ల కింద ఆధారాలు మొత్తం అందజేశారో ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలపలేదని పేర్కొంది. పైగా అంత తక్కువ సమయంలో ఆడియోలు, వీడియోలు వంటి పలు రకాల ఆధారాలను రోహిత్‌రెడ్డికి ఎలా అందజేశారో చెప్పలేదని తెలిపింది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తూ హైకోర్టు ఈ నెల 26న ఇచ్చిన తీర్పునకు సంబంధించి అధికారిక ఉత్తర్వుల కాపీ బుధవారం వెలువడింది. దీని ప్రకారం.. జీవో నెంబర్ 63 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఏకసభ్య ధర్మాసనం కొట్టేసింది. ఇప్పటివరకు రాజేంద్రనగర్ అసిస్టెంట్ కమిషనర్, సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసింది. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ను, అక్టోబరు 26 నాటి అబ్జర్వేషన్ పంచనామాను, 27 నాటి మీడియేటర్ పంచనామాను సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ మొదటి నుంచి కొత్తగా దర్యాప్తు చేయాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది.

### ప్రభుత్వ న్యాయవాదులు వివరణ ఇవ్వలేదు

పోలీసుల దర్యాప్తులో భాగంగా సేకరించిన ఎవిడెన్స్‌లు ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్‌లో ఎలా ప్రత్యక్షమయ్యాయనే విషయంపై ప్రభుత్వ న్యాయవాదులు వివరణ ఇవ్వలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎవిడెన్స్ మెటీరియల్ లీకేజీపై ప్రతివాదులు చాలా తెలివిగా వ్యూహాత్మక మౌనం పాటించారని పేర్కొంది. ఎవిడెన్స్‌లను ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితోపాటు అన్ని రాష్ట్రాల చీఫ్ జస్టిసలకు పంపించారని తెలిపింది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం తీవ్ర నేరమైనప్పటికీ చట్టంలో పేర్కొన్న నిబం?ధనలు, ప్రొసీజర్ ఉల్లంఘనకు గురయ్యాయా,

- మిగతా 8వ పేజీలో



## ఫామ్‌హౌస్ కేసులో ఇంతకు దోషులెవరో?

బిజెపి, బిఆర్ఎస్ పార్టీల తీరు బాధితులుగా చిత్రీకరణ

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చేరిక నుంచే విచారణ సాగాలి

ఈ విషయంలో త్వరలోనే సిబిఐకి ఫిర్యాదు

మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్ రేవంత్

గాంధీభవన్‌లో ఘనంగా కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవం


2లో

## మీకు ఎలాంటి అమ్మాయి కావాలి

నానమ్మ, అమ్మ లక్షణాలున్న వారిని ఇష్టపడతా

విలేకరి ప్రశ్నకు రాహుల్ గాంధీ ఆసక్తికర సమాధానం


2లో

## చంద్రబాబు సభలో అపశ్రుతి.. 8 మంది దుర్మరణం

తొక్కిసలాటతో కాలువలో పడిన కొందరు

చూస్తుండగానే పెరిగిన మృతుల సంఖ్య

బాబు దిగ్భ్రాంతి.. 10 లక్షల పరిహారం


2లో

## తెలంగాణ డిస్కమ్‌ల నుంచి 6 వేల కోట్లు ఇప్పించండి

ప్రధానికి సీఎం జగన్ అభ్యర్థన

## ఇక టెన్త్‌లో 6 పేపర్లు మాత్రమే

కుదించిన విధానాన్ని అమలుకు సర్కార్ నిర్ణయం

పదో తరగతి పరీక్షల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు

హైదరాబాద్,డిసెంబర్ 28: పదో తరగతి పరీక్షల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చింది. గతంలో టెన్త్ లో 11 పేపర్లు ఉండగా..వాటి సంఖ్యను ఆరుకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పది వార్షిక పరీక్షలను కేవలం ఆరు పేపర్లతోనే నిర్వహించనున్నారు. 2022-23 నుంచి పదోతరగతి పరీక్షల్లో సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. సైన్స్‌పేపర్‌లో ఫిజిక్స్, బయాలజీ రెండింటికి సగం సగం మార్కులు కేటాయించింది.





## చిన్న పిల్లలే మన దేశ భవిష్యత్తు

ఏకలవ్య గురుకుల పాఠశాలను ప్రారంభించిన రాష్ట్రపతి

భద్రాద్రి, రామప్పలను సందర్శించిన ముర్ము

భద్రాచలం,డిసెంబర్28: చిన్న పిల్లలే మన దేశ భవిష్యత్తు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బుధవారం భద్రాచలంలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ పూజారుల సమ్మేళనానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆన్ లైన్ ద్వారా ఏకలవ్య మోడల్ గురుకులాలను ప్రారంభించారు. అందరికీ నమస్కారం అని తెలుగులో చెప్పి రాష్ట్రపతి ప్రసంగం మొదలుపెట్టారు. ప్రముఖ కవి దాశరథి కలం నుంచి జాలువారిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్న మాటలను పలికిన రాష్ట్రపతి... అటువంటి గడ్డపై రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా పర్యటిస్తున్నానని తెలిపారు. త్వరలోనే తెలుగు నేర్చుకుంటానన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకరంగం దేశంలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమ్మక్క సారలమ్మ పూజరుల సమ్మేళనం సామాజిక సామరస్యానికి ప్రతీక అని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం వృద్ది నొందుతుందని, అందుకు వానవాసి కళ్యాణ పరిషత్ కృషి అభినందనీయమన్నారు. ఒక్క ప్రభుత్వం వల్లే పూర్తి స్థాయిలో సమాజ అభివృద్ధి సాధ్యంకాదని, ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,

- మిగతా 2వ పేజీలో

# పాఠాలు బోధించడంతోపాటు సమాజ నిర్మాణంలోనూ ఉపాధ్యాయులది కీలకపాత్ర

## దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

వార్త మిర్రర్, చింతపల్లి డిసెంబర్ 28: తరగతి గదిలో పాఠాలుబోధించడంతో పాటుసమాజనిర్మాణంలోనూ ఉపాధ్యాయులది కీలక పాత్ర అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం మాల్ పట్టణంలో జరిగిన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి (టిఎల్ఎం) మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికతీయడంలో ఉపాధ్యాయుల పాత్ర శ్లాఘనీయం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, డిఈఓ బిక్షపతి, ఎం.ఈ.ఓ గురువారావు, నోడల్ ఆఫీసర్ తీదేడు ప్రధానోపాధ్యాయులు శరత్ యామిని, చింతపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్ చారి, బిఆర్ఎస్ నాయకులు కొండూరు శ్రీనివాస్, మాస భాస్కర్, బాదేపల్లి నీరంజన్, మర్ల వెంకటయ్య, కుంభం శ్రీశైలం గౌడ్, పాల నరేష్, అండేకార్ హారి, సిమర్ల శ్రీను యాదవ్, గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ బిఆర్ఎస్ నాయకుడు కాయితి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఈరోజు ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్నికి పరామర్శించి కిష్టారెడ్డి పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు

## డిప్యూటీ తహసిల్దార్ బాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: మంచి రెవెన్యూ అధికారిగా, సౌమ్యుడిగా పేరొందిన సమర్థుడైన అధికారి , ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ షిరిడీ నుండి తిరిగివస్తూ కర్ణాటకలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. ఇబ్రహీంపట్నం , యాచారం , కందుకూరు, ఆర్డీఓ కార్యాలయాలలో బాలకృష్ణ గతంలో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారుడిగా భాద్యతలు నిర్వహించిన సమర్థుడైన అధికారి బాలకృష్ణ ఆకస్మిక మృతిపట్ల ఆయనతో పనిచేసిన ఉద్యోగులంతా దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. బాలకృష్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని , వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో వెంకటాచారి, కార్యాలయ సిబ్బంది కోరుకుంటున్నా మని తెలిపారు.

## డిండి మత్స్యశాఖ అధికారి,సొసైటీ ఛైర్మన్ వెంటనే తొలగించాలి

### మత్స్య శాఖలో నిధుల దుర్వినియోగం పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సమాచార హక్కు ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ డిమాండ్



డిండి డిసెంబర్ 28 వార్త మిర్రర్ : డిండి మత్స్యశాఖలో అధికారి ని సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 ప్రకారం సెప్టెంబర్ 26 న సమాచారం కోసం దరఖాస్తు చేశారు. 2015 సంవత్సరం నుండి సెప్టెంబర్ 26 2022 వరకు సమాచారం కొరకు కోరడం జరిగింది. సమాచారం కోసం దరఖాస్తు ఇచ్చి నాలుగు నెలల కాలం గడిచిన ఇంత వరకు పూర్తి సమాచారం ఇవ్వడం లేదు. స్థానిక ఎఫ్ డి ఓ మారయ్య పంపించిన సమాచారంలో ఎర్రగుంట్లపల్లి సొసైటీ పరిధిలో ఉన్న తవకళపూర్ రెవిన్యూ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన కొత్తతండా దగ్గరలో ఉన్న పెద్దచెరువు కు ఉచిత చేప పిల్లలు పంపిణి కార్యక్రమంలో 1,70,000 చేప పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసింది.. ఈ చేప పిల్లలు సొసైటీ చైర్మన్,ఎఫ్డీఓ మత్స్యశాఖ అధికారి ఇద్దరు కుమ్మకై ప్రభుత్వ మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేశారు..నిధులను దుర్వినియోగం చేసిన సొసైటీ, ఎఫ్డీఓ పై అధికారి పై చట్ట పరమైన చ తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను,సమాచార హక్కు ప్రచార్ సమితి(ఆర్టీఐ)-2005 రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కోరారు.. అక్రమాలకు పాల్పడిన సొసైటీని వెంటనే రద్దు చేస్తూ నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు....



## అధికార పార్టీ అండదండలతో భూకబ్జాదారులకు నిలయంగా మారిన తెలకపల్లి మండల కేంద్రం

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 28/12 : తెలకపల్లి మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అండదండలతో బి ఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలకు గురి చేశారని తెలకపల్లి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కబ్జాలకు గురవుతున్న స్థలాలపై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోలేదని కేవలం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధికారంతోనే ఈ భూకబ్జాలు గురయ్యాయని ధ్వజమెత్తారు.. వెంటనే కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు,లేకపోతే బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమం మొదలు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి బీఎస్పీ టౌన్ అధ్యక్షులు గుగ్గిల రాజేష్, శివ,సురేష్,భాస్కర్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు



## 1985 86 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో జడ్పిహెచ్ఎస్ ఆమనగల్ స్థలం కళ్యాణి గార్డెన్స్ ఆమనగల్ జీవితంలో గురువుల స్థానం గొప్పది నారాయణరెడ్డి హెడ్మాస్టర్ 1985 86 అకాడమీకు సంవత్సరం జెడ్పిహెచ్ఎస్ ఆమనగల్ ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కన్వీనర్ గా అడ్వకేట్ యాదిలాల్ వ్యవహరించారు పూర్వ గురువులు కే నారాయణరెడ్డి సత్యనారాయణ ఏలీ యాదగిరి శ్రీధర్ రెడ్డి యాదయ్య నారాయణమూర్తి కాజమైనదిన్ హాజరైనారు వీరికి ఘనంగా పాదాభివందనంతో పూర్వ విద్యార్థులు సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుత్తి బాలస్వామి ఎంగలి రఘు వెంకన్న బాబు సత్య రాములు విష్ణువర్ధన్ రెడ్డి గిరిధర్ గౌడ్ బికుమాన్ల రమేష్ జానకిరామ్ రెడ్డి పూర్వ విద్యార్థినిలు గీత మధురవాణి కృష్ణవేణి ఘనంగా గురవులను సన్మానించడం జరిగింది



## శబరిశుని మహా పడిపూజ శభాష్..

### పడిపూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : మండల కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చల్లమల్ల కృష్ణారెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని అభిషేకాలు,మహా పడిపూజలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణపురం మండలంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు ఈ కార్యక్రమానికి నేను విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా దర్శించుకున్న భాగ్యం దక్కిందన్నారు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ప్రజలకు సూచించారు,శ్రీ శ్రీ శంకరనంద స్వామీజీ, చిలివేరు జంగయ్య,ఐలయ్య గురుస్వామి, అభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం గురుస్వామి, దూసరి వెంకటేష్ గురుస్వామి, బాలరాజు గురుస్వామి, జంగయ్య గురుస్వామి, జ్ఞానేశ్వర్ గురుస్వామి, సాయిబాబా గురు స్వామి, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే శుభాకాంక్షలు తెలిపిన కిషన్ నాయక్

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : నూతనంగా ఎన్నికైన ఏఐసీసీ అధ్యక్షులు గమల్లికార్జున కార్గే ని బుధవారం నాడు ఢిల్లీలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆదివాసి ఛైర్మన్ మోగే, వైస్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ జగన్ లాల్ నాయక్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు...



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు మండలలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ అవిర్భవదినోత్సవం ఈసందర్భంగా జాతీయ రహదారిపై కాంగ్రేస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేకు కట్ చేసి పంచి పెట్టారు. కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,గాజుల కృష్ణయ్య,సత్తయ్య,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మండ్లి రాములు,పట్టణ మానయ్య ,జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జాతీయ పార్టీ ఎపుడూ లౌకిక.ప్రజాస్వామ్య,న్యాయమైన మరియు సమగ్రమైన భారతదేశాన్నికి ప్రాధ్యానిద్యం వహిస్తూ దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ,దేశ రక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తూ 138 సంవత్సరాలుగా దేశ ప్రజలను సేవను అందిస్తూ ప్రజా అభివృదిని శాంతిని ప్రోత్సయిస్తూ ప్రజల మనన్నలు పొందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ...ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాములు, పట్టణ అధ్యక్షుడు మన్నాయ్య,బ్లాక్ వైస్ ఖాళీళ్,జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్,కొండల్ రెడ్డి, పర్వతాలు,ఖాదర్,అలిమ్,రాఘవేందర్,సురేష్ నాయక్, బాబా, ప్రసాద్, శ్రీకాంత్,పరిద్,శ్రీధర్,కిషన్ నాయక్,పత్యా, లక్మ పాల్గొన్నారు

## అన్ని వర్గాలకు మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయే

### అల్మాస్‌గూడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ





బాలాపూర్, వార్త మిర్రర్ : దేశ ప్రజలకు కూడు గూడుగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ నే అని సరూర్ నగర్ మండల మాజీ జెడ్పిటిసి బంగారు సత్యనారాయణ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అల్మాస్ గూడ గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి గుడి పక్కన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బంగారు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు నవారు మల్లా రెడ్డి మాట్లాడుతూ...పేదల కుటుంబాలలో కన్న తల్లిలా చెరగని కాంగ్రెస్ పార్టీ చెరగని ముద్రను వేసుకుందన్నారు. దళితులకు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ చేయూతనందించిందన్నారు. పట్టణాల నుండి ప్రతి మారుమూల పల్లెకు సాగిన అభివృద్ధి లో ప్రపంచమే నివ్వేరాపోయేలా చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఉన్నత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ దేశ మనుగడ ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మేధావులు చెప్పడం హర్షనియమన్నారు. పేదలకు దక్కాల్సిన అభివృద్ధి ఫలాలు బడా వ్యాపార వర్గాలకు దోచిపెడుతున్న కేంద్రం తీరును ఎండగట్టాలని నవారు మల్లారెడ్డి అన్నారు. దేశ ప్రజలను ఏకాదాటికి తీసుకరావడానికి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా కొన సాగుతుంది. రాబోయే రోజుల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకోనుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బోయ పల్లి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ పల్లి రాఘవేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామిడి కృష్ణా రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మల్గారి శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కే రాజు యాదవ్, వేణు గోపాల్ రెడ్డి, కొల్లూరి వంశీ , చంద్రం ,కొంతం సందీప్ ,నిరంజన్, తిరుమలేశా,మహేష్ ,శివ, నంద కిషోర్ తదితర కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి: బొజ్జ బాలయ్య

చౌటుప్పల్ వార్త మిర్రర్: వ్యవసాయ కార్మికుల కూలిరేట్లను పెంచాలని,పేదలను ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొజ్జ బాలయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు గంగాదేవి సైదులతో కలిసి బొజ్జ బాలయ్య మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు లేని పేదలకు 120గజాల ఇంటిస్థలం కేటాయించాలని,ఇల్లు లేని పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు కేరళ సీఎం పినరయి విజయన్ ముఖ్య అతిధిగా ఆల్గొంటున్నారని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

## యువతి యువకులైన కళాకారులందరూ యువజనోత్సవం పోటీలలో పాల్గొని సద్వినియోగం చేసుకోండి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా ఐఏఎస్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యువజన సర్వీసుల శాఖ, యాదాద్రి భువనగిరి ఆద్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక మరియు క్రీడలు అంశాలలో తేది 4, జనవరి, 2023 లలో యువజనోత్సవ పోటీలు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా గారు నిర్ణయించారు .

ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కళాకారులైన యువతీ యువకులకు ఈ క్రింద అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగును.

1. జానపద నృత్యం (గ్రూప్) 2. జానపద గీతం (గ్రూప్) పోటిలోని ప్రతి అంశంములోని విజేతలను నిర్ణయించి ఒకటవ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపిక చేసి పంపించబడును. పైన తెలుపబడిన పోటీలు ఈ క్రింద తెలుపబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడును. పోటీలు నిర్వహించు తేది మరియు ప్రారంభ సమయం నిర్వహించు అంశంలు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించు ప్రదేశము 04-01-2023 ఉదయం 09 . 00 గం లకు 1. జానపద నృత్యం (గ్రూప్)

2. జానపద గీతం (గ్రూప్) భువనగిరి ఖిల్లా దగ్గర భువనగిరి అర్హతలు : జిల్లా స్థాయి పోటిలలో పాల్గొను యువతీ యువకుల వయస్సు పోటి నిర్వహించు తేది నాటికి 15 సంవత్సరాలు పూర్తి కాబడి 29 సంవత్సరల లోపు కల్గి ఉండవలెను.

ఇతర సంబందిత అంశాలు : పోటిలో పాల్గొనే అంశానికి సంబందించిన సామాగ్రిని సంబందిత యువ కళాకారులు తమ వెంట తేచ్చు కోనవలెను. ఫోక్ డాన్స్ గ్రూప్ నందు సభ్యులు 20 మంది / ఫోక్ సాంగ్ నందు 10 మంది కంటే ఎక్కువ ఉండరాదు. ఫోక్ డాన్స్ లో రికార్డ్ చేయబడిన క్యాసెట్లు గాని పెన్ డ్రైవ్ లు గాని అనుమతిచాబడువు. వారు లైవ్ గా ప్రదర్శించవల్సి ఉండును. డాన్స్ గ్రూప్ నకు 15 ని. లు / ఫోక్ సాంగ్స్ కు 7 ని. లు గరిష్టంగా అనుమతించబడును. పోటిలలో తుది నిర్ణయము యువజన సర్వీసుల శాఖచే నియమించబడిన న్యాయ నిర్ణేతలు నిర్ణయిస్తారు. దీనికి పోటిలలో పాల్గొనువారు కట్టుబడి ఉండవలెను. అట్టి నిర్ణయాలకు బద్ధులైనవారు మాత్రమే పోటిలలో సంబందిత అంశాలలో పాల్గొనవలెను. సంబందిత అంశాలలో పాల్గొనే యువతీ, యువకుకులు తమ ఎంట్రీలను తెల్లకాగితం పై వ్రాసి వారి బయోడేటాను లేక పైన తెలుపబడిన సంబందిత సాంస్కృతిక కార్యక్రమము జరుగు స్థలము వద్ద దరఖాస్తుల ఎంట్రి కౌంటర్ ల వద్ద తమ బయోడేటాలను పూర్తి స్థాయిలో నింపిఇవ్వగలరు. యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబందించి ఆసక్తి కల్గిన యువతీ యువకులైన కళాకారులందరు పై విదముగా నిర్వహించబడే పోటిలలో పాల్గొని ఈ సదవకశాన్ని స్వదినియోగపరుచు కోవల్సినదిగా జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా గారు కోరడమైనది. ఇతర సమాచార నిమిత్తమై కార్యాలయ పని దినములలో ఈ చరవాణి 8309992451 ల ద్వార సంప్రదించి తగు సమాచారం పొంది ఈ పోటిలలో పాల్గోనవచ్చును.



## బ్రతికి ఉన్నన్ని రోజులు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : 30 సంవత్సరాలుగా కరడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తను పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదు ఆలేరులో కాంగ్రెస్ ని బలోపేతం చేస్తున్నానని ఈర్ష తోనే కాంగ్రెస్ పార్టీ మారుతున్నారని నాపై దుష్ప్రచారం చేస్తున్నారు దయచేసి దీన్ని ఎవరు నమ్మకూడదు నేనొక బహుజన బిడ్డనని నన్ను ఇబ్బందులకు గురిచేయాలని కొంతమంది నేనంటే గిట్టని వారు దుష్ప్రచారం చేస్తున్నారు నేను నా జీవితం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా పార్టీ మారేది లేదు నాకు పదవులు ముఖ్యం కాదు ప్రజాసేవే నా లక్ష్యం గా పనిచేస్తా దయచేసి నాపై వచ్చేవి అసత్య ప్రచారాలను నమ్మొద్దు అని చెప్పారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి బిర్ల అయిలయ్య



## అయ్యప్ప పడిపూజలో పాల్గొని స్వాములకు అన్నదానం నిర్వహించిన ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్

యాదాద్రి వార్త మిర్రర్ : కొయ్యలగూడెం ఎల్లం బావి గ్రామంలో శివాలయంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ పాల్గొని అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రవ్వ సంతోష్ గురుస్వామి మాచర్ల కృష్ణ గురు స్వామి దోర్నాల గజేందర్ బడుగు వెంకటేష్ గ్రామ అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఆలేటి వెంకటయ్య దశదిన కర్మకు హాజరైన బిజెపి నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామంలో ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పవన్ సాయి హాస్పిటల్ ఎండి తండ్రి ఆలేటి వెంకటయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వెంకటయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులను సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులనుసన్మానించారు,అనంతరం పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ జెండా ను ఎగురవేశారు.అనంతరం బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ,బీర్ల ఫౌండేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.138సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన,నిమ్న జాతుల కోసం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.పార్టీ స్థాపనలో భాగంగా బ్రిటిష్ వారిని తరిమికొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం చాలా గొప్పగా సంతోషంగా ఉందని తెలిపారు. సైనికుల్లాగా పనిచేసి 2023లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తామని అన్నారు.అనేక ప్రాజెక్టులను నిర్మాణం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.ఆనాడు ఇందిరమ్మ 20 సూత్రాల పథకంన్నీ తెచ్చి బ్యాంకులను జాతీయం చేసి ఆర్థిక పరిస్థితులనుపెంపొందించిందని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడం లక్ష్యంగా పని చేస్తామన్నారు.మళ్ళీ తెలంగాణలో,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా



ఆలేరు నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో జెండా ఎగురవేసి,కేక్ కటింగ్,చేసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ బోనాలు సుజాత నాయక్

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : హస్తినాపురం డివిజన్ పరిధిలో గల హుడాభారతి నగర్ లో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు డిప్యూటీ ఇంజనీర్ కనకయ్య అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్ తో కలిసి పర్యటించడం జరిగింది అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందిగా నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాల్సిందిగా కాంట్రాక్టర్లు ఆదేశించడం అయినది ఈ సందర్భంగా కాలనీవాసులు కొన్ని సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హుడా భారతి నగర్ కాలనీ అధ్యక్షుడు మనీలాన్ స్థానిక సంక్షేమ సంఘం నాయకులు శశి పాల్ రెడ్డి కోట్ల శ్రీనివాస్ రాము తదితరులు పాల్గొన్నారు .



## గురునానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజి , హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశాల




వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: ఇబ్రహీంపట్నం సమీపంలో గల గురు నానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజీ , హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లో స్థానిక ప్రజలకు మరియు ఇతర గ్రామాలకు అందుబాటులో వుండే విధంగా బుధవారం నూతనంగా ఉచిత వైద్యశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ టిఎస్ ఉమామహేశ్వర్ రావు , గౌరవ అతిథులుగా డాక్టర్ జి అనురాధ , డైరెక్టర్ అంకిత్ హాస్పిటల్, ఇబ్రహీంపట్నం, డాక్టర్ శ్రీనివాస్ , మెడికల్ సూపరింటెండెంట్, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి, డాక్టర్ దినేష్ , డైరెక్టర్ లిమ్స్ హాస్పిటల్ విచ్చేసి ఇబ్రహీంపట్నం లో స్థానిక ప్రజలకోసం ఏర్పాటు చేసిన నూతన హెూమియో వైద్యశాలను ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిధి ఏ సి పి శ్రీ ఉమామహేశ్వర రావు గారు మాట్లాడుతూ ముందుగా అయన గురు నానక్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ, గురు నానక్ యాజమాన్యం ప్రారంభించిన ఈ హెూమియోపతిక్ వైద్యశాల ద్వారా స్థానిక ప్రజలు వైద్య సదుపాయాలు ఉచితంగా పొందవచ్చని,డాక్టర్ సలహాలు మందులు కూడా పొందవచ్చని, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలే కాకుండా ఇతర గ్రామాల ప్రజలు కూడా పొందాలని అయన ప్రజలను కోరడం జరిగింది. గౌరవ అతిధులు కూడా స్థానిక ప్రజలకోసం గురు నానక్ విద్యాసంస్థల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత హెూమియో వైద్యశాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన వైద్యసహాయాన్ని అందచేయాలని అందుకు కావలసిన సహకారాన్ని అందిస్తున్న యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. కార్యక్రమంలో హెూమియోపతిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీమతి రేణుక , డాక్టర్ శివ , డాక్టర్ అర్పిత ముఖర్జీ , డాక్టర్ సరితా డాక్టర్ వీ రేఖ , డాక్టర్ దీప , డాక్టర్ హంసవీణ , డాక్టర్ వసంత , డాక్టర్ అజయ్ , డాక్టర్ అనీషా మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## బిజెపికి గట్టి ఎదురుదెబ్బ సొంతగూటికి జల్‌పల్లి మాజీ సర్పంచ్ సల్లా భద్రమ్మ

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్పల్లి మున్సిపాలిటీలో జల్పల్లి పురపాలక సంఘం కార్యనిర్వాహ అధ్యక్షులు యంజాల జనార్దన్ ఆధ్వర్యంలో జల్పల్లి మాజీ సర్పంచ్ సల్లా భద్రమ్మ బిజెపి పార్టీలో ఇమడలేక పార్టీ వంటెద్దు పోకోడలకు తట్టుకోలేక మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి మన ప్రియతమ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని గ్రహించి తిరిగి సొంతగూటికి బి ఆర్ ఎస్ పార్టీ లో కి మన ప్రియతమ మంత్రి సమక్షంలో చేరటం జరిగింది మంత్రి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించటము జరిగినది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కొరకు నిరంతరం కష్టపడాలని జల్పల్లి మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీకి మంచి పట్టు ఉందని కొనియాడారు తధానంతరం మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని కలవడం జరిగినది ఈ కార్యక్రమంలో జల్పల్లి మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు ప్రస్తుత జల్పల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు .సూరెడ్డి క్రిష్ణారెడ్డి మహేశ్వర నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిమ్మల నరేందర్ గౌడ్ 18 వార్డ్ కౌన్సిలర్ కె. లక్ష్మీనారాయణ 19 వ వార్డ్ కౌన్సిలర్ పల్లపు శంకర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేష్ 16 వార్డు



అధ్యక్షులు పోలేమోనీ నగేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి సయీద్ పటేల్ యువ నాయకుల యంజాల అర్జున్ 19వ వార్డు అధ్యక్షుడు మారుతి మాజీ వార్డు సభ్యులు బామ్మ లక్ష్మీ కరణమ్మ తదితరులు పాల్గొన్నారు



## దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండల కేంద్రం లో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో 138 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గరీబీ హటావో నినాదంతో పేదరికంని నిర్మూలించింది అని అన్నారు నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనే అన్నారు రానున్న రోజులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కచ్చితంగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గారు సర్పంచ్ లు బంటు కిరణ్ , జనార్ధన్, బత్తిని వెంకటేశ్వర్లు ,కొమ్ము దాసు, బత్తుల శ్రీను, సదానందం ,ఆలంపల్లి వసంతం, మంగ నాయక్ ,దుర్గా, చెన్నయ్య, శివ చరణ్ నాయక్, బత్తుల కోటేశ్వరరావు, దేవుళ్ళ వెంకట శివ ,వెంకట్ రాజు, బత్తుల శ్రీనివాసరావు, ఓర్స్ వెంకటేశ్వర్లు, కుర్ర నాగరాజు, మైనార్టీ నాయకులు ఖాదర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సోదరుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: ఇబ్రహీంపట్నం వైష్ణవీ గార్డెన్స్ లో నియోజకవర్గ క్రైస్తవ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా గ్రాధలయ శాఖ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు, నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి రాజు,పాస్టర్లు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా పాస్టర్లకు బట్టల పంపిణి చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ కులల వారికి న్యాయం చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా క్రైస్తవులకు ప్రతీ క్రిస్మస్ పండగకి అందరిని ఒక్కే చోట చేర్చి బట్టలు పంపిణి చేస్తుందని, అంతేకకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో స్మశాన వాటికకు ఐదు ఎకరాల భూమి ఇచ్చామని అన్నారు. త్వరలో ఇంటి స్థలం ఉన్నా నిరుపేద క్రైస్తవులకు మూడు లక్షల రూపాయల పథకం అందజేస్తామని తెలిపారు. పాస్టర్ సుందర్, జై రాజు, కర్ణాకర్, క్లిష్టఫర్, రవి కుమార్, జయ కుమార్, నాన్ నాయక్, అజేయ్ కుమార్ క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రాల చెరువును సందర్శించి సుందరికరణ పనులను పరిశీలించిన మంత్రి సబితా

రంగారెడ్డి రూరల్ వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలొ సుమారు1 కోటి 80 లక్షల రూపాయలతో చేపడుతున్న పలు పనులను అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ , మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్ ,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేసారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి చందనం చెరువులాగా ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.వీరితో పాటు కార్పోరేటర్లు అధికారులు నాయకులు పాల్గొన్నారు



## కోళ్లపడకల్ గ్రామ సర్పంచి ఇప్పలపల్లి నారాయణరెడ్డిని పరామర్శించిన్న అందెల

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామ సర్పంచి ఇప్పలపల్లి నారాయణరెడ్డిని పరామర్శించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నారాయణరెడ్డి గురించి తెలుసుకున్న ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే ఇప్పలపల్లి నారాయణరెడ్డి త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలంలోని కొత్తగూడ గ్రామంలో ఇరుముడి పూజ మరియు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



## లయన్ కె .వి రమేష్ రాజుకు అభినందనలు వెల్లువ

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం డిసెంబర్ 28: బుధవారం లయన్ కె.వి.రమేష్ రాజు తన జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం లోని మాతా పితరుల సేవాసదనంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం లోని వృద్దులకు భోజనం కార్యక్రమం నిర్వహించి, వారికి చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలలో పాల్గొన్నవారు మొయిజ్ పాషా , కప్పరి చందు,ఇందిరాల రమేష్ ,ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్స్ గౌస్, వెంకట్ రాంరెడ్డి, మరియు ఆశ్రమం నిర్వాహకులు భాస్కర్ రావు, పాత్రికేయులు చెరుకూరి మల్లేష్, పసునూరు వెంకటేష్ తదితరులు కేక్ కట్ చేయించి కె.వి. రమేష్ రాజును శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గాంధీ భవన్ వెనకాల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్లో జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పుష్ప లీలా పీసీసీ మెంబర్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భీమ్ భరత్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి జనార్దన్ రెడ్డి రాజేందర్ రాష్ట్ర ఎస్ సీ సేల్ ఉపాధ్యక్షులు నరేందర్ మీర్ పేట్ కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి సిద్ధాలా శ్రీశైలం గజ్జి భాస్కర్ జల్ పల్లి వైస్ ప్రసిడెంట్ మహ్మద్ భారీ జిల్లా చేనేత విభాగం మస్నా మాజీ వార్డు మెంబర్ కీసరి యాది రెడ్డి రవికుమార్ సురేందర్ రెడ్డి రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొనారు

# చందన చెరువులో రోబోటిక్ ట్రాష్ కలెక్టింగ్ బోట్‌ను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన (సంద) చెరువు లో గుర్రపు డెక్క మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసే విహంతరి రోబోటిక్ ట్రాష్ కలెక్టింగ్ బోట్ ను ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ పరిధిలో ఎఫ్టిఎల్ ను గుర్తించి అన్ని చెరువులను సుందరికరించనున్నట్లు తెలిపారు యువ శాస్త్రవేత్తగా ఒక యువకుడు సోలార్ సహాయంతో రిమోట్ కంట్రోల్ తో పనిచేసే నూతన యంత్రాన్ని కనుగొనడంతో,తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం లభిస్తుండటంతో నూతన ఆవిష్కరణకు ప్రోత్సాహకంగా ఉంటుందని ప్రత్యేకంగా తెప్పించినట్లు మంత్రి తెలిపారు. నగరంలోని దుర్గం చెరువు గతంలో ఎట్లా ఉండేది ప్రస్తుతం ఎట్లా ఉందొ చూడాలని దశలవారీగా నియోజకవర్గములోని అన్ని చెరువుల్లో గుర్రెపు డెక్క చెత్త తొలిగించి సుందరికరిస్తాం అన్నారు.మురికినీరు చెరువులోకి రాకుండా 23 కోట్లతో ముందుగా ట్రంక్ లైన్ పనులు చేపట్టినట్లు అన్ని చెరువుల్లో ఇదే విధంగా వర్షం నీరు డ్రైనేజీ నీరు ప్రత్యేకంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల్లో పూడికతీత తీయటంతో నేడు వాటిలో జలకళ వచిందన్నారు పట్టణాల్లో కూడా ఇదే విధంగా చెరువుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు నాడు-నేడు వచ్చిన మార్పును గమనించాలని అందరూ కలిసి బాధ్యత గా చెరువులను కాపాడుకోవాలని పరిశుభ్రంగా ఉంచాలన్నారు వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ వేసుకొని చెరువులను పరిరక్షించుకోవలన్నారు చెరువుల బాగు కోసం మంచి పనులు చేపడుతుంటే,నిత్యం వందలాది మంది చెరువుల చెంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సెదదిరటం పోటీ పరీక్షల అభ్యర్థులు కసరత్తులు, ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తుండటంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు చేయడం శోచనీయమన్నారు.కొత్త సంవత్సరం లో ఒక కొత్త ఆలోచనతో ముందుకెళ్దామని బొకేలు శాలువాల స్థానంలో విద్యార్థులకు అంగన్ వాడి పిల్లలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పిలుపునిచ్చారు రానున్న నూతన సంవత్సరం 2023 సందర్భంగా అందరికి ముందస్తుగా శుభాకాంక్షలు తెల్పిన మంత్రి తనతో పాటు ఎవరిని కలువటానికి వెళ్లిన బొకేలు శాలువల స్థానంలో నోట్ పుస్తకాలు బ్యాగులు వాటర్ బాటిల్స్ మ్యాట్లు పెన్నులు పెన్సిళ్లు తదితర వాటిని విద్యార్థులకు అందజేయాలని కోరారు అదేవిధంగా గ్రామాల్లో వార్డులలో గల పాఠశాలలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ,ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి కార్పోరేటర్లు నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలానగర్‌లో కనుల పండువగా అయ్యప్ప మండల పూజోత్సవం



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్28:కమలానగర్లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్నుల పండువగా మండల పూజ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి మౌలాలి గాయత్రి నగర్ వీరాంజనేయ స్వామి దేవాలయం నుంచి కమల నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహిళలు,భక్తులు దీపారాధనలతో భారీ ఊరేగింపు చేపట్టారు.కమల నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, మాలధారణలో ఉన్న అయ్యప్ప భక్తులు స్వామి వారిని ప్రధాన పురవీధుల్లో ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు.పలువురు చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో మంగళ హారతులతో అయ్యప్ప స్వామికి స్వాగతం పలికారు.కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన కళాకారులు కావడి నృత్యాలు, దేవతామూర్తుల వేషధారణలో నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో కమలానగర్ పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఆలయంలో అయ్యప్ప స్వామికి వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం చేసి,అయ్యప్ప స్వామి మండల పడి పూజా మహెూత్సవాన్ని నిర్వహించారు.భక్త బృందం చే దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వామి భజనలు,కీర్తనలు చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్ఆర్ నాయర్, మాలధారంలో ఉన్న అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మంలో 29న వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగసభను జయప్రదం చేయండి

### పంట రుణాలను మాఫీ చేయాలి: జూలకంటి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఈనెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని అఖిల భారత కిసాన్ సభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈ నెల 29 నుంచి 31 తేదీ వరకు జరుగుతున్నాయని , మొదటి రోజు 29న గురువారం భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సంపదను సృష్టించే రైతులు, రైతు కూలీలకు గిట్టుబాటు ధర, కూలి అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు వారి సమస్యలపై ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఆర్థిక సాయం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంట రుణాలను పూర్తిగా మాఫీ చేసి కొత్తగా రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. పోడు భూముల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎడమ కాలు పరిధిలో ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు అందులో ఆపరేటర్లు ను వెంటనే నియమించాలని, మనమత్తులు చేపట్టి ఐ డి సి కి అప్పగించి ప్రాజెక్టు అంతర్భాగంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, పాతూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెవిడాల పరశురాములు, రొంది శ్రీనివాస్, పథాని శ్రీనివాస్, సంపత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి వినియోగించుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన 13మంది లబ్ధిదారులకు 6,21,000/- రూపాయల విలువ చేసిన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు చేయించి బుధవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులు మంచాల మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి రాములు 32,000, దండేటికారి సంతోష్ గారికి 60,000, ఓరుగంటి వెంకటేష్ గౌడ్ 60,000. చిదేడు గ్రామానికి చెందిన నాగిళ్ల నవీన్ 42,000, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చెందిన బంగి భానుచందర్ 44,000, రాయబండి సురేష్ 60,000 కమ్మగూడ కి చెందిన సిహెచ్.నరసింహ 60,000, ఏ.సేవ 33,000, రమావత్ బాలు నాయక్ 10,000, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కి చెందిన గుడిపాటి గాయత్రి గారికి 40,000, వడియాల భారతమ్మ 60,000, తాటిపల్లి మేఘమాల గారికి 60,000, వల్లపు శ్రీనివాస్ 60,000. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ వద్దు వ్యవసాయమే ముద్దు

### ఫార్మాసిటీ బాధిత రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపిన టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలంకు చెందిన ఫార్మాసిటీ బాధిత రైతులందరూ ఫార్మాసిటీ వద్దు వ్యవసాయం ముద్దు, మా భూములు మాకు కావాలని గత రెండు రోజులుగా పాదయాత్ర నిర్వహించడం జరుగుతున్న తరణంలో రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, ఇబ్రహీంపట్నం టీపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి రైతులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వమే రైతును హింసిస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీ ని రద్దు చేసి రైతుల భూములు రైతులకు అప్పగించాలన్నారు. ఫార్మాసిటీ కోసం ప్రతిపాదించిన భూములకు రైతుబంధు, రైతు భీమా వర్తింపజేయాలని, ధరణి పోర్టల్ లో వారి పేర్లు నమోదు చేసి, వ్యవసాయ రుణాలు ఇవ్వాలని, రైతులకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు, రైతులకు న్యాయం జరిగేవరకు రైతులు చేస్తున్న ఈ పోరాటానికి మా మద్దతు తెలుపి రైతుకు అండగా ఉంటాం అని దండెం రాంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ శివకుమార్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పండల శంకర్ గౌడ్ , స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కళ్లెం శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎన్ ఎస్ యు ఐ నంద కిషోర్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, సర్పంచ్ రమేష్, రాజశేఖర్ సర్పంచ్, రాజ్ శేఖర్, ఉసియారి మధు, ఆలి భాయ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, పెద్ద ఎత్తున రైతులు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని రైతుల పాదయాత్రకు మద్దతు తెలపడం జరిగింది.

# ప్రతిభను గుర్తిద్దాం: ప్రతిభవంతులకు చేయూతనిద్దాం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28 : ప్రతిభను గుర్తించి ప్రతిభావంతులను చేయాలనే ఆశయ స్ఫూర్తితో కేవలం ఆర్థిక,బీదదరికం కారణంగా తమ ప్రతిభను కోల్పోరాదని, అలాంటి వారికి సమాజం అండగా నిలబడాలనే సామాజిక బాధ్యతతో పల్లెల్లోని ఆర్థిక నిరుపేద ప్రతిభావంతులను, వారి వారి అభిరుచి ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించాలనే సదాశయంతో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ స్పోర్ట్స్ అకాడమిక్ కల్చర్ (ఎస్ ఏ సి) అనే కార్యక్రమం యోజన చేసింది. అందులో భాగంగా ఎంపిక చేసిన విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి ఆయా అంశాలలో నిష్ణాతులచే శిక్షణ ఇవ్వాలని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సంకల్పించింది . ఎస్ ఏ సి లో భాగంగా క్రీడాకారుల ఎంపిక మొదటి విడుతగా రంగారెడ్డి జిల్లాస్థాయిలో వాలిలాల్, కబడ్డీ, ఆటలలో క్రీడాకారులను గుర్తిస్తున్నది . ఈవెంట్ 3లో భాగంగా ఇబ్రహీంపట్నం 'జోన్లోని హయత్ నగర్, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలం ప్రభుత్వ బడుల విద్యార్థులకు టోర్నమెంట్ ,సెలక్షన్ డిసెంబర్ 28, 29 తేదీలలో వినోభానగర్ లోని సాధన కుటీర్ లో నిర్వహిస్తున్నది. 28వ తేదీ జరిగిన ప్రారంభోత్సవంలో 18 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాఘవరెడ్డి తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎస్ ఎ సి ద్వారా 12 మంది ప్రతిభావంతులైన ఎరుపేద విద్యార్థులను గుర్తించి శిక్షణ



శిబిరాలను నిర్వహించి గ్రామీణ విద్యార్థులు బాగా ఉపయోగపడతాయి. అందులో భాగంగా స్పోర్ట్స్ లో కబడ్డీ, వాలీబాల్లో విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ శిబిరాలను నిర్వహించడం వలన గ్రామీణ క్రీడాకారులు అవుతారు. ఈ శిబిరాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల ఎంపిక మరియు ఇతర అవసరాలకు అద్భుతంగా తయారావుతారని తెలంగాణ వ్యాయామ ఉపాధ్యయుల సంఘం తరుపున జ్ఞానసరస్వతి ఫౌండేషన్ కు సంపూర్ణ సహకారం అందిస్తాము అని చెప్పారు. ఫౌండేషన్' వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభవంతులైన ఆర్థిక బీదరికం కారణంగా ఎవరు తమ ప్రతిభను కోల్పోరాదు. అలాంటి వారిని గుర్తించి సరైన సమయంలో వారికి అండగా నిలవడటానికి సాధన శిబిరాల ద్వారా ప్రత్యేక శిక్షణను అందించి వారి ప్రతిభను ప్రపంచానికి చాటాలన్నదే జిఎస్ఎఫ్ ఆశయం అని చెప్పారు. మొదటిరోజు నిర్వహించైనా కార్యక్రమంలో వెంకటేష్, శంకర్, కిరణ్, జిలాని, బిల్లు, వెంకటేష్, అంజి, విగ్నేష్ ఈ కార్యక్రమం గురువారం కూడా కొనసాగుతుందని తెలిపారు.



## అయ్యప్ప పడిపూజ మరియు ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్న చిగిరింత నర్సింహ రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం లోని నేదునూరు గ్రామం లో వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్ మరియు కందుకూరు ఎక్స రోడ్ సౌడపు వెంకటేష్ ఆహ్వానం మేరకు అయ్యప్ప పడిపూజ మరియు ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ సరికొండ మల్లేష ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ వినోద్ చారీ మండలం %బు% సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ సల్మాన్ వార్డు మెంబెర్స్ స్ రామ్ రెడ్డి గుంద్ర సుధాకర్ రెడ్డి ప్రశాంత్ సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి వరికుప్పల బాబు గడిగే రాములు గౌడ్ మర్ల రాములు యాదవ్ శ్రీకాంత్ టేకుల సుధాకర్ రెడ్డి మరియు అయ్యప్ప దీక్ష స్వాములు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకులను సన్మానించిన బీర్ల అయిలయ్య

యాదాద్రి, వార్తమిర్రర్ : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ ఘనంగా నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య. బుధవారం ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.అనంతరం బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ,బీర్ల ఫౌండేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 138సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన,నిమ్న జాతుల కోసం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.పార్టీ స్థాపనలో భాగంగా బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం చాలా గొప్ప సంతోషంగా ఉందని తెలిపారు. సైనికుల్లాగా పనిచేసి 2023లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో జెండా ఎగురవేసి,కేక్ కటింగ్,చేసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కౌన్సిలర్ ఆరే



యాదగిరి,బంధారపు భిక్షపతి, గుండ్లపల్లి పెద్ద నర్సింహ, మటూరి బాలయ్య,శేఖర్,బరిగే రాంచందర్,మొలుగు శ్రీరాములు,కాల్వకొలను సతీష్,ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుడ్ల నరేష్ కుమార్ గుండ్లపల్లి కరణ్,బిట్టు హరీష్,ఆకుల గణేష్ ,గుండు నర్సింహ,బొజ్జ సంబేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.ఆ తర్వాత కాం గ్రెస్ పార్టీ జెండా ను ఎగురవేశారు..తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.138సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బడు గు, బలహీన,నిమ్న జాతుల కోసం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ .సైనికుల్లాగా పనిచేసి 2023లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తామని అన్నారు

## కాంగ్రేస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్28/12 : ఈ రోజు తెల్కపల్లి మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద తెల్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యం.బాలగౌడ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అక్కడికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన జడ్పీటీసీ నూనె సుమిత్రలిగారు కొబ్బరికాయ కొట్టి,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి తెలియజేశారు,పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల గురించి వివరించారు. అనంతరం రిటైర్డ్ టీచర్ సీనియర్ నాయకులు పర్వతాలు జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌడ్ మాట్లాడుతు రాహుల్ గాంధీ గారు చేస్తున్న భారత్ జోడో యాత్రకు విశేష స్పందన వస్తుంది అన్నారు,పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీ చాలా బలోపేతం అవుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు,ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్షిద్,రాముడు,స్వామి,మెట్రో శివ,శ్రీనివాసులు గౌడ్, మరియు యూత్ కాంగ్రేస్ నాయకులు లక్ష్మణ్, జిలాని బొమ్మసాని శివ,ఫరీద్,మహేష్



గౌడ్,పరమేష్,నరేష్,ప్రవీణ్, బోగరాజు రాముడు, పరమేష్,హరీష్,మరియు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సొంటే చందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు



## అబ్దుల్ సలీమ్ పార్థివ దేహానికి నివాళులర్పించి చిగురింత నరసింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సలీమ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని బడంగ్పేట్ నగర్ పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి అన్నారు. వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలే కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారేపల్లి రమేష్ యువ నాయకులు శశికాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

**చిన్నఆడిశర్లపల్లి,దొన్యాల గ్రామాలలో**

**రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమలలో పాల్గొన్న**

**దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్**

కొండ మల్లేపల్లి డిసెంబర్ 28 వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చింది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా కొండమల్లెపల్లి మండలం చిన్నఆడిశర్లపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,దొన్యాల గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరిగింది అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని



ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ రెడ్డి,జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,పీ ఏ సీ ఏస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కదరీ అంజయ్య,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు నాయక్,అబ్బానబోయిన శ్రీను,స్థానిక సర్పంచులు గడ్డం శ్రీరాములు, కల్లు కవితఅరుణ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రావుల వెంకటయ్య, రమావత్ తూలిసిరామ్, ఐతపక సురేష్,మాజీ ఎంపీటీసీలు ముడవత్ పాండు, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,గోవింద్,జాగృ బావోజి, శంకర్ నాయక్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కండక్టర్ నిజాయితీపై ప్రశంసలు

### కండక్టర్ రాములును సన్మానించిన ఎంపిటిసిఆర్ రమేష్

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 28/12 : తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ రాములు నిజాయితీపై బుధవారం సాయంత్రం ఎంపిటిసి ఆర్ రమేష్ ఆధ్వర్యంలో మండల ప్రజలు, మిత్రులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆర్ రమేష్ మాట్లాడుతూ తెలకపల్లి కి చెందిన రాములు మహబూబ్ నగర్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. తేదీ:- 27.12.2022 రోజున నవాబుపేట నుంచి మహబూబ్ నగర్ బస్సులో వెంకటేశ్వర్ రావు అనే వ్యక్తి నవాబుపేటలో ఎక్కి బోయపల్లి గేట్ లో దిగి పోయి తన యొక్క బ్యాగ్ ను బస్సులో మరిచిపోయాడు ఆ బస్సు కండక్టర్ రాములు ఈ . 153084 డ్రైవర్ నర్సిములు %జు% .150717 దానిని తెరిచి చూడగా అందులో రెండున్నర లక్షలు మరియు అలాగే కొన్ని విలువైన పత్రాలు ఉండడంతో డిపో మేనేజర్ కి చెప్పడంతో డిపో మేనేజర్ వెంటనే రీజినల్ మేనేజర్ కి విషయం చెప్పి సదరు ప్రయాణికుని పూర్తి వివరాలు తెలుసుకొని ఆ బ్యాగు ని సదరు ప్రయాణికునికి రీజినల్ మేనేజర్ శ్రీదేవి,డిపో మేనేజర్ సుజాత , స్టేషన్ మేనేజర్ చంద్రమ్మ,కంట్రోలర్ రామలక్ష్మమ్మ ,కండక్టర్ రాములు డ్రైవర్ నర్సిములు కలిసి అతని బ్యాగు ని అప్ప చెప్పడం జరిగింది. రాములు నిజాయితీపై బుధవారం సాయంత్రం తెలకపల్లి ఎంపిటిసి ఆర్ రమేష్ మరియు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపి తెలియజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మిత్రులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులపై దాడులు జరిపితే బిజెపి వాళ్లు గ్రామాలలో తిరుగరు: సిపిఐ

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో బుధవారం నాడు విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ....నాంపల్లి మండలంలోని తుంగపాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి కమ్యూనిస్టు పార్టీ 98వఆవిర్భదినోత్సవాల సందర్భంగా జెండా కార్యక్రమం ఏర్పాటు చేసి ఆ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతుండగా బిజెపి కార్యకర్తలు ఆయనపై మరియు కార్యకర్తలపై దాడికియత్నం చేసి మైకు లాక్కొని ఆయనను నెట్టడానికి ప్రయత్నాలు చేశారని మునుగోడు నియోజకవర్గంలో కమ్యూనిస్టులపై దాడి చేస్తే బిజెపి కార్యకర్తలు ఒక్కరు కూడా మిగలరని గ్రామాలలో రాజగోపాల్ రెడ్డి తిరుగలేదని అన్నారు తుంగపాడు గ్రామంలో బిజెపి గుండాలు జెండా ఆవిష్కరణ కు అడ్డు తగిలి భౌతిక దాడులకు పాల్పడినా వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు బిజెపి భౌతిక దాడులకు తాటాకు చప్పులకు కమ్యూనిస్టులు భయపడరు ఈ రకంగా వ్యవహరిస్తే బిజెపి కార్యకర్తలు గ్రామాలలోఉండే పరిస్థితి ఉండదని వారు హెచ్చరించారు మునుగోడు నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉన్న పల్లెలన్నీ బిజెపి వాళ్లు చిచ్చులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వలమల్ల ఆంజనేయులు, ఎండి వహబ్, నీలా వెంకటయ్య,కౌన్సిల్ సభ్యులు పగిల్లా బుచ్చయ్య,ఏశామోని మల్లేష్, బొడ్డుపల్లి అర్జున్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## 30 న చలో ప్రగతి భవన్ ముట్టడి

### ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలంధర్ నాయక్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గాయాల పాలెం హాస్పిటల్ సేవా లాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఈనెల 30న ఛలో ప్రగతి భవన్ ముట్టడికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు మునుగోడు ఎలక్షన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన గిరిజన బంధు హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. తండాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి ఒక్కొక్క జీపీకి 5కోట్ల బడ్జెట్ కేటాయిం చాలన్నారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.వర్కింగ్ ఉమెన్ హాస్టల్లను ఏర్పాటు చేసి సారాయి (గుడుంబా) పేరుతో లంబాడీ బిడ్డలపై ఉన్న కేసులను వెంటనే ఎత్తి వేయాలని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పొడుభూముల సమస్య వెంటనే పరిష్కరించాలని అన్నారు.భూమి లేని గిరిజన కుటుంబాలకు 3 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.చదువులకు ఇబ్బందులు పడుతున్న గిరిజన తండాలకు బస్సు సౌకార్యం కల్పించాలి డిమాండ్ చేశారు



## మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యం ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో 12గ్రామాలకు రూ.2 కోట్ల 40లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మిర్యాలగూడ శాసనసభ్యులు ఎమ్మెల్యే భాస్కర్ రావు బుధవారం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని శాసనసభ్యులు పునరుద్ఘటించారు. అడవిదేవులపల్లి మండలంలోని అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, జిలకరకుంట తండ, కొత్తనందికొండ, బాల్నేపల్లి, చిట్యాల, చాం ప్లలాబీ తండ, గోన్య తండ, ఉల్సాయిపాలెం, బంగారికుంట తండ, నల్లమిట్ట తండ, నడిగడ్డ గ్రామాలకు ఎస్డీఫ్ గ్రాంట్స్ ద్వారా ఒక్కో గ్రామానికి 20 లక్షల చొప్పున మొత్తం రూ.2కోట్ల 40లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ నిధుల ద్వారా అడవిదేవులపల్లి మండలంలోని 12 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణ రెడ్డి ,ఎంపీపీ బాలాజీ నాయక్, జడ్పీటీసీ కుర్ర సేవ్యా నాయక్, మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చినరామయ్య, పంచాయతీ రాజ్ శాఖ డీఈ వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీను, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## పూసల సంఘం కమిటీ హాల్ కి ఐదు లక్షల రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జయపాల్ యాదవ్ ఆమనగల్ లో పూసల కమ్యూనిటీ హాల్ నీ పర్యవేక్షించడం జరిగింది నిధుల కొరతతో ఆగిపోయినటువంటి కమ్యూనిటీ ఆల్ పనులను వెంటనే ప్రారంభించాలని తమ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించడం జరిగింది మేము అడిగిన వెంటనే మా భవన నిర్మాణం కొరకై అక్షరాల ఐదు లక్షలు ప్రకటించినందుకు ఆమనగల్ మున్సిపాలిటీ పూసల కమ్యూనిటీ ద్వారాఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూసల సంఘం అధ్యక్షులు వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌరవ అధ్యక్షులు నరసింహ ప్రధాన కార్యదర్శి పరమేష్ మాజీ వార్డ్ నెంబర్ సత్యం అశోక్ రాము యోగి సాయి పవన్ పాల్గొనడం జరిగింది



## అనాధ పుణ్యక్షేత్రంలో అన్నదానం చేసిన ఆటో యూనియన్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్యాసింజర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం ఆటో ప్రమాదంలో గాయాలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన చిలువేరు అరుణ ఆపరేషన్ విజయవంతంగా ఆరోగ్య రిత్యా వెంటనే కోలుకొని సాధారణ జీవితం కొనసాగించాలని కోరుతూ అమ్మానాన్న అనాధ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభాగ్యులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు పూలమోని వీరేశం, ఉపాధ్యక్షులు బండి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ,వార్డు సభ్యులు ఉప్పరగొని యాదయ్య,ఆటో యూనియన్ సభ్యులు ఎడ్ల సత్తయ్య, సురపల్లి యాదగిరి,చిలువేరు గాలయ్య,లింగంపల్లి అంజయ్య,బద్దం జగదీష్, గుజ్జుల మునయ్య,కడారి మహేష్, పొట్ట శ్రీరాములు, బండి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



### నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్టీ చేరికలు

### ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండ మల్లేపల్లి డిసెంబర్ 28 వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం కొండమల్లెపల్లి మండలం చిన్నఆడిశర్లపల్లి గ్రామానికి చెందిన 60మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కదరీ అంజయ్య,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు నాయక్,రవీందర్ రెడ్డి,రావుల వెంకటయ్య,రావుల సత్యనారాయణ, వస్కుల కృష్ణ,మాజీ ఎంపీటీసీలు ముడవత్ పాండు,వెంకటేశ్వర్లు,కృష్ణయ్య,గడ్డం గోవింద్,శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 138వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు దేవరకొండ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి యూనిస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఎసిఎస్ చైర్మన్ డాక్టర్ ధూళిపాల వేణు రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశయ సాధన కోసం పనిచేస్తామని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలపడుతుంది అయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి యునుస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రామ్ సింగ్ నాయక్,దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేర్ ఖాసిం,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, దస్తగిరి,నారాయణ,జాకీర్,కైసర్ మహమ్మద్, అంకురి రాజు కుమార్,షాకీర్,బాలకృష్ణ, మాతంగి శ్రీనివాస్,కేతావత్ రమేష్,సన్నీ, జగన్,అంకురి ప్రసాద్,కేతావత్ సుభాష్, రమావత్ సాయి రాథోడ్. ఇస్మాయిల్. మధు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు కూడు.. గూడుగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన చల్లమల్ల



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: దేశ ప్రజలకు కూడు గూడుగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ నే అని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్బవాదినోత్సవం సందర్భంగా పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురా వేసి ఆవిర్బవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కుటుంబాలలో కన్న తల్లిలా చెరగని ముద్రను కూడబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. దళితులకు, వెనుకబడిన వర్గాల వారికి చేయూతనందించిందన్నారు. పట్టణాల నుండి ప్రతి మారుమూల పల్లెకు సాగిన అభిరుద్ధి లో ప్రపంచమే నివ్వేరాపోయేలా చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఉన్నత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.ఈ దేశ మనుగడ ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మేధావులు చెప్పడం హర్షనియమన్నారు. పేదలకు దక్కాల్సిన అభివృద్ధి ఫలాలు బడా వ్యాపార వర్గాలకు దోచిపెడుతున్న కేంద్రం తీరును ఎండగట్టాలని అన్నారు.దేశ ప్రజలను ఏకాదాటికి తీసుకరావడానికి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా సాగుతుంది. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వనా తెలంగాణ లో బలంగా పుంజుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య, ఎండీ అక్బర్ అలీ, జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, కిసాన్ జిల్లా నాయకులు ఏపూరి సతీష్, గూడూరు వెంకటరెడ్డి, సభవత్ గోవర్ధన్ నాయక్,బీసీ మండల అధ్యక్షులు రత్తు పల్లి యాదయ్య,మైలారం రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్,యువజన నాయకులు అందె నరేష్ యాదవ్,ఎండీ ముసఖాన్, చెక్క నర్సింమా,మినుగు గోపాల్,అంతటి స్వామి,చిలివేరు సోమయ్య, జక్కిడి నర్సిరెడ్డి,చెక్క కిరణ్, చింతల లింగస్వామి,మహేష్, నజీర్,అబ్బు,శివ తదితరులు పాల్గొన్నారు.



## సరోజన మృతిదేహానికి నివాళులు అర్పించిన: జడ్పిటిసి

టేకుమట్ల : వార్త మిర్రర్ : టేకుమాట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామనికి చెందిన జీడీ సన్నీ తల్లి జీడీ సరోజన మరణించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బుధవారం సరోజన మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీలు సంగి రవి, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు, మండల గ్రామ, నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని గుజ్జ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ దక్కన్ డాక్టర్ సుజాత నోట్ బుక్స్ ,షార్పనర్,ఎరేజర్, పెన్సిల్స్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైలా యాదవరెడ్డి ,మండల నోడల్ అధికారి హన్మంతు , బతుకమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు శేఖర్ , ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,పబ్బు దేవేందర్ , యూసుఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.టి ని సత్కరించిన సత్య టీవీ న్యూస్ ఛానల్, ట్రైబల్ డిగ్రీ కాలేజీ,యూఎస్ఎఫ్ఐ

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ :దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా దేవరకొండ ట్రైబల్ డిగ్రీ కళాశాల యజమాన్యం,సత్య టీవీ న్యూస్ ఛానల్ వారు ముశ్ని అంజన్,అంజి, యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు వంగూరు వెంకటేశ్వర్లు వారి బృందం,డి.ఎస్.ఏ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ తో కలిసి ఎన్.వి.టి ని శాలువ ఘనంగా సత్కరించారు..అనంతరం వారు మాట్లాడుతూ ట్రైబల్ మహిళా డిగ్రీ కళాశాలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ ఉచితంగా నేర్పించడం, అలాగే యోగ నేర్పించడం, కొన్ని అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం, చాలా సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్యామల అన్నారు.. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను పురస్కరించుకొని ముఖ్యంగా కరోనా టైంలో చేసిన సేవ లు అద్భుతమని, అసోసియేషన్ కి అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని మా టీవీ చానల్స్ ఇలాంటి సేవ చేసే అసోసియేషన్స్ ని ఎప్పుడు ముందుకు తీసుకెళ్తాయని,మా వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు.. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు క్రీడాకారులకు కళాకారులకు ప్రోత్సహిస్తూ అలాగే విద్యార్థి సంఘం నాయకులను కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో మెంబర్స్ గా ఉండడం చాలా సంతోషకరంగా ఉందని, ముందు ముందు చేసే సేవా కార్యక్రమాలలో విద్యార్థి సంఘం వాళ్లు ఎప్పుడూ ముందుంటారని, ఈ సందర్భంగా వారు అన్నారు.. అధ్యక్షుడు ఎన్.వి.టి,ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం,ఇన్ని సంఘాల వారు సన్మానించడం మాకు చాలా ఆనందకరంగా ఉందని,మా బాధ్యత ఇంకా ఎంతో పెరిగిందని వారు తెలిపారు. తప్పనిసరిగా మా అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు, సమాజ సేవలో, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అండగా ముందు ఉంటామని, అన్నారు, మా కార్యక్రమాలకు సహకరిస్తున్న ముఖ్యంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకి, దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు,అధికారులకి, ప్రజాప్రతినిధులకి ,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ప్రసన్నలక్ష్మి డి, స్వాతి,పీఈటి రంగీలా, సరిత , కరాటే మాస్టర్స్ శ్రీను, వెంకట్ ,డాన్స్ మాస్టర్ జగన్,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.. యుఎస్ఎఫ్ఐ నాయకులు, మానవ కోటేష్, జేజాల పండు, ఇస్లావత్ ప్రసాద్, ఆలేటి రాకేష్ ,రమావతి జగన్ ,ఆడెపు వీరేందర్, కళ్యాణ్, నేనెవత్ సిద్దు ,నారాయణ దాసు ,మధు, తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న స్నేహితులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సర్వేలు గ్రామానికి చెందిన గాదెపాక అంజమ్మ గత కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగింది.వారి భర్త కుడా కొన్ని సంవత్సరాల క్రితమే మరణించారు. అనాధలుగా మారిన ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విషయం తెలుసుకున్న అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ చైర్మన్ బోధుల మురళి తన స్నేహితుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ సహాయం కింద 1కింటాల్ బియ్యం అలాగే నిత్యావసర సరుకులు అందించి, ఆ కుటుంబానికి భవిషత్తు లో కుడా అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వరగంటి భానుప్రకాష్, పెరపెల్లి మాజీ సర్పంచ్ కొలను సతీష్ పాలెం మహేష్, మంచికంటి శంకర్ , శివ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు .



## చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీ. పి. హైస్కూల్ లో టి. ఎల్. ఎం. మేళా నిర్వహణ

### స్థానిక హెచ్.ఎం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది

### ముఖ్యఅతిథిగా చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న

నల్లగొండ వార్త మిర్రర్ : చండూరు మున్సిపాలిటీలోని జడ్పీ హైస్కూల్లో టిఎల్ఎం మేలా కార్యక్రమం స్థానిక హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని విద్యార్థిని, విద్యార్థులు గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని ఉన్నత చదువులు చదవాలని అన్నారు. చండూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుంది అని చైర్మన్ తెలియజేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి, చండూరు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## నిరు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

కొండ మల్లేపల్లి డిసెంబర్ 28 వార్త మిర్రర్ : పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ప్రభుత్వం భూములలో గుడిసెలు వేస్తాం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వని డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ప్రదర్శనలు, దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గుడి సెలు వేసుకుంటే పోలీస్ అధికారులు కూల్చే వేయటం బాధకరమని అవేధన వ్యక్తం చేశారు.ఇండ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మార్వో కు దరఖాస్తూ చేసుకున్న, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేసిన, ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. మల్లేపల్లి మండల కేంద్రం పేదలకు ఇండ్లు స్థలాలు ఇవ్వకుంటే,మరోసారిగుడిసెలు వేస్తామని ప్రభుత్వని హెచ్చరించారు. దర్నా అనంతరం డిఏఓ కి దరకాస్తులు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సత్యనారమ్మ, ఇండ్లు సాధన కమిటీ సభ్యులు అంజి, రాంబాబు, శివ,శ్రీను,కోటమ్మ, సైధమ్మ తదితరులు పాల్గొన్నారు...



## పరకాలలో ఘనంగా నేరెళ్ల వేణుమాధవ్ జయంతి

పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ ప్రాంతానికి చెందిన వరంగల్ ముద్దుబిడ్డ ప్రముఖ మిమిక్రి కళాకారుడు స్వర్గీయ. నేరెళ్ల వేణు మాధవ్ జయంతిని పురస్కరించుకొని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం, బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో నేరెళ్ల వేణు మాధవ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నేరెళ్ల వేణు మాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, మున్సిపల్ ఛైర్పర్సన్ సోదా అనితా రామకృష్ణ , వైస్ ఛైర్మెన్ రేగురి విజయపాల్ రెడ్డి , బీఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, పిఎసిఎస్ మాదారం ఛైర్మెన్ నల్లెల్ల లింగమూర్తి, మునిసిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, అడప రాము, పసుల లావణ్య రమేష్ ,మార్క ఉమా రఘుపతి, ఎకు రాజు, ఏఎంసి - పిఎస్పీఎస్ డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సనత్, బొచ్చు భాస్కర్, బండి రమేష్ గౌడ్, రత్న శైలెందర్,గూడెల్లి రజిత, గూడెల్లి రాజా రమేష్, అల్తాఫ్, ఏరుకొండ అవినాష్ గౌడ్, బండి వెంకటేష్,గోవిందు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శామీర్ పేట్ లో బిజెపి పార్టీ లోక్ సభ ప్రవాస యోజన విస్తారక్ ప్రశిక్షణ వర్గ్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

### ప్రారంభించిన రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

హైదరాబాద్ వార్తమిర్రర్ : శామీర్ పేట హైదరాబాద్ లో ఈ రోజు బిజెపి లోక్సభ ప్రవాస యోజన విస్తారక్ ప్రశిక్షణ వర్గ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. .దక్షణాది రాష్ట్రంలో పార్టీ భలోపేతం దిశగా అన్ని పార్లమెంట్ స్థాయి మార్గ దర్శకుల సమావేశం జరుగుతుంది అని బండి సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంచార్జీ సునీల్ బన్సల్ , ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులుకే.లక్ష్మన్ ,నిజామాబాద్ ఎంపీ.ధర్మపురి అర్వింద్ ,స్టేట్ జనరల్ సెక్రటరీ ప్రేమెందర్ రెడ్డీ,ప్రదీప్ కుమార్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డీ ,మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీ మంతుల ప్రగతి , మేడ్చల్ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి,సరిత ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంగీతం, ధ్యానంతో భూతల స్వర్గాన్ని తలపిస్తున్న కైలాసపురి

డిసెంబర్ 28 వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా కర్తాల్ : కైలాసపురి(కడ్తాల్), డిసెంబర్ 28 : బీద గొప్ప తారతమ్యం లేకుండా ధ్యానం నేర్పిన గురువు బ్రాహ్మర్షి సుభాష్ పత్రీజీ అని పత్రీజీ సతీమణి స్వర్ణమాల పత్రీ అన్నారు. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా కలసిన ప్రతీ ఒక్కరికీ ధ్యానం నేర్పేవారని, వారి అనుభవాలు విని ఎంతో సంతోషపడే వారని అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 11 రోజులపాటు(డిసెంబర్ 21 నుంచి 31) కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం, మహిళా ధ్యాన మహాచక్రం-4 వేడుకలు బుధవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తి స్థల్ కు ధ్యానంతో నివాళ్లర్పిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 7:30 వరకు నిర్వహిస్తున్న ప్రాతఃకాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణ మాల పత్రీ మాట్లాడుతూ సంగీతం, ధ్యానం, ధ్యానులతో మాట్లాడటం పత్రీజీకి ఎంతో ఇష్టం అని, ఇక్కడ ఇప్పుడు ఇంత మంది ధ్యానం చేస్తుంటే పత్రీజీ గొప్పదనం ఏంటో ప్రపంచానికి తెలుస్తుందని అన్నారు. ఒక్కరు వచ్చినా, వంద మంది వచ్చినా ఎంతో అపురూపంగా చూసేవారని అన్నారు. ఈ గురువుకైనా తన శిష్యులు గొప్పవారైతే ఎంతో మురిసిపోతారని, అది మనం నిరూపిస్తున్నామని అన్నారు. మహేశ్వర మహా పిరమిడ్ అంతర్జాతీయ విశ్వ విద్యాలయం అని పత్రీజీ చెప్పేవారన్నారు. విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ద్వారకా నివాస్ ప్రాజెక్టుకు ప్రతి ఒక్కరూ చైతన్ ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ధ్యానరత్న నంద ప్రసాద్ రచించిన 'హిమాలయ విజ్ఞానం' అనే పుస్తకాన్ని, డాక్టర్ కాజల్ తేరి రచించిన 'అండ్ ఐ థాట్ ఓన్లీ మోంక్స్ కుడ్ మెడిటెడ్' పుస్తకాన్ని స్వర్ణమాల పత్రి ఆవిష్కరించారు. పలువురు కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, గీతాలాపనలు అలరించాయి. నిర్వాహకులు పిరమిడ్



ఆవరణలో ఉచిత భోజన, వసతి సౌక ర్యాలు కల్పించారు. కళాకారులు, కవులు, ఆధ్యాత్మిక వేత్తలను పిరమిడ్ నిర్వాహకులు సత్కరించి అభినందించారు. ధ్యాన వేదికపై కళాకారుల నృత్యాలు ధ్యానులను ఎంతోగాను అలరించాయి. ఆధ్యాత్మిక గీతాలు, ధ్యాన గురువుల సందేశాలతో ధ్యాన సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో కంచె రఘురామ్, తటవర్తి వీర రాఘవ రావు, మేనేజింగ్ ట్రస్టీ బాలకృష్ణ, పిఎంసి ట్రస్ట్ చైర్మన్ దాట్ల హనుమంతరాజు, కిషన్ రెడ్డి, మారం శివ ప్రసాద్ తదితర సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో రుచిలేని పప్పు, అన్నంలో లక్క పురుగులు

### దేవరకొండ ఏంఈఓ ఏబీవిపి విద్యార్థి సంఘాలపై ఏగతాళి చేసినా వైనం

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు దేవరకొండ పెంచికల్ పహాడ్ లో ఆదర్శ పాఠశాల కి విద్యార్థుల సమస్యలపై సందర్శించారు..ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మీరు లోపటికి రావడానికి అనుమతిని ఇవ్వకుండా నిరాకరించారు..లోపలికి ప్రవేశం లేదు అంటూ దేవరకొండ ఏంఈఓ, డీఈఓ కి ఎవరికైనా చెప్పుకోండి దురుసుగా ప్రవర్తించారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్ తెలిపారు...ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సమస్యలపై కార్యకర్తలతో దేవరకొండ ఏంఈఓకి ఫోన్ చేయగా చిన్న నువ్వు కాలేజీకి వెళ్లి చదువుకో అంటూ ఎగతాళిగా మాట్లాడరని వారు వాపోయారు. పాఠశాల లో విద్యార్థులు భోజనం చేసే సమయంలో, వారితో పాటు కలసి ఏబీవిపి కార్యాకర్తలు భోజనం చేశారు..అక్కడ వంటకాలను పరిశీలించగా పూర్తిగా నీళ్లతో నిండిన చారు,రుచిలేని పప్పు,అన్నం లో లక్క పురుగులు తరచుగా వస్తున్నాయని విద్యార్థులు తమ బాధని తెలిపారు. ఇలాంటి వారి పై తక్షణమే చర్యలు



తీసుకోవలని ఏబీవీపీ డిమాండ్ చేశారు..విద్యార్థుల సమస్యలు ఎక్కడ బయటపడతాయో అని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కుట్రచేస్తూ విద్యార్థుల సమస్యలు తెలుసుకోకుండా విద్యార్థి సంఘాలకు అనుమతులు లేవు అంటూ తెలపడం చాలా బాధాకరమైన విషయం అని వారు అన్నారు. ఇది ఎంతవరకు న్యాయమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ప్రశ్నిస్తున్నారు.

## బిటి రోడ్లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### నియోజకవర్గంలో బిటి రోడ్లకు నిధులు మంజూరు

### దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్

కొండ మల్లేపల్లి డిసెంబర్ 28 వార్త మిర్రర్ :ప్రభుత్వం బిటి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం కొండమల్లెపల్లి మండలం బుడోని తండాలో రూ.48లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బిటి రోడ్లకు నిధులు మంజూరు కావడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రోడ్డు పనులు నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు.అనంతరం బుడోని తండాలో హైమాక్స్ లైట్ ను,ట్రాన్స్ పార్మర్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ రెడ్డి,జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్



గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడరీ అంజయ్య,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,స్థానిక సర్పంచు గడ్డం శ్రీరాములు,రవీందర్ రెడ్డి,రావుల వెంకటయ్య, రమావత్ తూలిసిరామ్,రావుల సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు ముడవత్ పాండు, వెంకటేశ్వర్లు, వస్కుల కృష్ణయ్య,గోవింద్,జాగ్య బావోజి,శంకర్ నాయక్,అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

### సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 28: ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ప్రారంభమైంది.ఈ సమావేశం ఎంపీపీ కృపేష్ అధ్యక్షతన కొనసాగింది. శాఖల వారీగా అధికారులు తమ వద్దనున్న నివేదికలను చదివి వినిపించడం జరిగింది. ముఖ్యంగా విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల పనితీరుపై వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పోల్కంపల్లి సర్పంచ్ ఆండాలు, నెర్రెపల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్ తదితరులు అధికారులను తమ తీరును మార్చుకోవాలని నిలదీశారు. పలు శాఖల అధికారులు పాత నివేదికలనే చదివి వినిపిస్తున్నారని తెలుస్తోంది. మండల అభివృద్ధి కోసం 2 కోట్ల 80 లక్షల రూపాయలు మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మంజూరు చేయించాడని ఎంపీపీ కృపేష్ పేర్కొన్నారు. ప్రధానంగా విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖలపై అతి త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఆయన అన్నారు. అధికారులంతా ప్రజలకు జవాబు జవాబుదారీగా పనిచేయాలని ఆయన తెలిపారు. మంగళపల్లి నుండి వెలిమినేడు వెలిమినేడు, తులేకలాన్ నుండి ఆగపల్లి, శాస్త్ర గార్డెన్, నాగన్ పల్లి, పోల్కంపల్లి, తదితర లింకు రహదారులను విస్తరణకు 200 కోట్లు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తున్నందుకు సమావేశంలో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం విజయ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు బుధవారం నాడు దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్భవన్లో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలలో మాత్రమే పరిమితమవుతుంది కానీ విద్యార్థులకు రావలసినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ అదే విధంగా స్కాలర్షిప్స్ ఇవ్వకపోవడం వలన విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు మునవత్ కోటేష్, జేజాల పండు,ఇశ్లవత్ ప్రసాద్,అలేటి రాకేష్, రమావత్ జగన్ నాయక్,అడేపు వీరేందర్, నేనావత్ కళ్యాణ్,నేనవత్ సిద్దు, నారాయణాసు మధు, తదితరులు పాల్గొన్నారు.




# చౌటుప్పల్లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక రాజీవ్ స్మారక భవనం ముందు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి జెండా ఆవిష్కణ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం మండలంలోని చిన్న కొండూర్,జై కేసారం గ్రామాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా చల్లమల్ల కృష్ణా రెడ్డి పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నాడు పూరి గుడిసె నుండి ఈనాటి ఇందిరమ్మ ఇల్లు వరకు, నాటు వైద్యం నుండి ఆరోగ్య శ్రీ దాకా,చెరువు కాల్వల నుండి ప్రాజెక్టుల దాకా ఎన్నో పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. డి.సి.సి. ప్రధాన కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట నారాయణ, చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు దోర్నాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్కే. జానీ బాబు, మల్కాపురం నర్సింహ, బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, తీగుల్ల పెంటయ్య, ఊదరి శ్యామ్, బండారి ప్రభాకర్ రెడ్డి, లందగిరి యాదయ్య, మారగోని



శేఖర్ గౌడ్, తాటి అమర్, యాస నరసింహా రెడ్డి, చెరుకు లింగస్వామి, బొంగు రమేష్ , యూసుఫ్ ,సాతిరి రమేష్, అలుగు రాంబాబు, ఎడ్ల రఘుమారెడ్డి, బాలెం రేఖర్, ఊదరి నరసింహ, కాసులబాధ నరసింహ, నాగరాజు, ఎర్ర శంకర్, ఊదరి రాజు, ఊదరి మహేష్ , బోయ ఆనంద్, బొల్లెపల్లి శివ , బోయ అరవింద్ తది తరులు పాల్గొన్నారు.


# అమనగల్ మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సుడిగాలి పర్యటన అదేవిధంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మరియు మండలానికి సంబంధించిన 42 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ మరియు కేజీబీవీ మరియు బస్టాండ్ హై స్కూల్ బాయ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు 1000 మందికి విద్యార్థిని విద్యార్థులకు డిస్టరీలు ఉచితంగా పంపిణీ , అదేవిధంగా నూతన డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక, జూనియర్ కళాశాల, గ్రంథాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, లను అధికారులతో పరిశీలించిన ఎన్ ఎచ్765 హైవే నుంచి రైతు వేదిక భవనం వరకు 5 లక్షల నిధులతో సిసి రోడ్డు, మరియు పూసల భవనానికి 5 లక్షల మరియు జూనియర్ కళాశాల భవనానికి 50 లక్షలు, మరియు గొల్ల కుర్మా భవనానికి 10 లక్షల, మరియు గీత కార్మికులకు భవనానికి 10 లక్షలు మంజూరు చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా. జైపాల్ యాదవ్ , ఈ కార్యక్రమంలో ఆమనగల్ జడ్పిటిసి నేనావత్. అనురాధ పత్య నాయక్, ఏ ఎం సి చైర్మన్ నాలాపురం. శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప. వెంకటేష్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ తోటి గిరి యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అర్జున్ రావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్ట నారాయణ, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ కౌన్సిలర్ రాధా వెంకటయ్య, టిఆర్ఎస్ నాయకులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

దేవరకొండ డిసెంబర్ 28 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి అని సమాచార హక్కు సాధన సమితి జిల్లా కోశాధికారి కేతవత్ రమేష్ నాయక్ బుధవారం డిమాండ్ చేశారు. చందంపేట మండలం లో ప్రాథమిక కేంద్రం,వెటర్నరీ హాస్పిటల్ లో సమాచార హక్కుచట్టం గురించి సూచించే బోర్డుపై పేరు, ఫోన్ నెంబర్లు, పూర్తిగా తుడిచేసారు.. అంతేకాకుండా అక్కడ పనిచేస్తున్న వారి పేర్లు లేకుండా గత ఐదు సంవత్సరాల క్రితం పని చేసిన అధికారి పేరు ఉండడం బోర్డుపై ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బోర్డుపై ఉండే సమాచార హక్కు సాధన సమితి వారికి చెందిన ఫోన్ నెంబర్లు తుడిపేయతపై జిల్లా కోశాధికారి కేతావత్ రమేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై, వీటిని సరిచేయని వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డుతో పాటు సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1) బి సంబంధించిన 17 అంశాల బోర్డును కార్యాలయంలో ఏర్పాటు చేసే విధంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.




# 1165 మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్




మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలంలో మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కే జి వి పి పాఠశాల అలాగే నాగిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాలలోని మొత్తం కలిపి 1165 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో చదువు మధ్యలోనే ఆపేస్తున్నటువంటి తల్లిదండ్రులు లేని విద్యార్థులు గానీ చదివించలేని పరిస్థితిలో వున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎవ్వరయిన పై చదువులకు తప్పకుండా నా ఉప్పల ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేసారు.అలాగే నాగిల్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో తెలుగు మరియు సైన్స్ బోధించడానికి టీచర్స్ లేరని విద్యార్థులు తెలియజేయడంతో తన ట్రస్ట్ ద్వారా ప్యారా టీచర్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే అసంపూర్తిగా వున్న పాఠశాల భవనాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే నీళ్లకు ఇబ్బంది వుందని తెల్సుకొని బోరు వేపిస్తానని హామీ ఇచ్చారు పేదవారిక నిర్మూలన విద్యతోనే సాధ్యం కాబట్టి అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలలో వుండాలని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తలకొండపల్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,తలకొండపల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి,కస్తూరిబా ప్రధానోపాధ్యాయురాలు రేఖ,నాగిల్ల గ్రామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లావణ్య,రవిందర్ రెడ్డి,విద్యా కమిటి చైర్మెన్లు లక్ష్మయ్య, వెంకటేష్ ,రమేష్ ,ఎంపీటీసీ లక్ష్మమ్మ లక్ష్మయ్య మాజీ వార్డ్ మెంబర్ వెంకటరమణ విష్ణు తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య నర్సంపల్లి సర్పంచి హనుమాన్ నాయక్ నారాయణ గౌడ్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్ సభ్యులు నల్లవారి పల్లి యువకులు వంశీ ,మంగలపల్లి గ్రామం మహేందర్ ,ఆర్కపల్లి పెద్దలు యువకులు,మాడుగుల గ్రామ పెద్దలు యువకులు,నాగిల్ల గ్రామ యువకులు పెద్దలు నాయకులు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు పాల్గొనడం జరిగింది



## ఆపదలో అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని మూర్తుజపల్లి గ్రామానికి చెందిన కొమ్ము దేవయ్య అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తక్షణ సాయంగా ఈరోజు రూ.5000 లు ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతుని భార్య నర్సమ్మ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పులికంటి మైసయ్య, గోగుల కృష్ణకుమార్, మైసయ్య, కృష్ణ, గ్రామస్థులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్ మండలంలోనీ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు రైతుల ఖాతాలో పడుతున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం కర్కల్ పహాడ్ గేట్ నుంచి చరికొండ గ్రామం వరకు బిటి రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్. పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా. ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. పి అర్జున్ రావు. మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ముత్తు భరోస

వార్త మిర్రర్, చింతపల్లి డిసెంబర్ 28: చింతపల్లి మండల కేంద్రంలోని తీదేడు ( వెంకటంపేట ) గ్రామానికి చెందిన సందే మారయ్య గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ తో బిక్షాటన చేస్తూ హైదరాబాద్ చనిపోవడం జరిగింది. నిరు పేదలు అయినా ఆ కుటుంబం అంత్యక్రియలు ఖర్చు కోసం నిల్వలపల్లి ఉప్ సర్పంచ్ పోలాగోని వినోద్ గౌడ్ ను సంప్రదించగా పగడాల కనకయ్య ఫౌండేషన్ ద్వారా 10000 ( పది వేలు ) రూపాయలు ఇప్పిస్తాఅని చెప్పి హామీ ప్రకారం బుధవారం తన యొక్క పెద్ద కుమారుడు అయిన సందే యాదయ్య కి ముత్తు పొలాగోని వినోద్ గౌడ్ నీ కలిసి అందియడం జరిగింది. పగడాల ముత్తు చేసిన సహాయనికి మారయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వైస్ చెర్మన్ శిరీష ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, మొగిలి కిషన్, జాల గణేష్, పుప్పాల పాపయ్య, బాస లక్ష్మణ్, పొలాగోని వినోద్ గౌడ్ , వీరమళ్ళ జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ఈటలతో అందెల

## కందుకూర్ మండలంలో పర్యటించిన బీజేపీ నేతలు

## నేదునూర్ కొత్తగూడలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూర్ మండలం నేదునూర్ కొత్తగూడ గ్రామాల్లో జరిగిన అయ్యప్ప పడిపూజ ఇరుముడి కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా (రూరల్) అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు. తొలుత నేదునూర్ లో చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గురుస్వాములు ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కొత్తగూడ గ్రామంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. 41 రోజులు పాటు కఠిన నియమ నిష్ఠలతో దీక్షాకాలం పూర్తి చేసి శబరిమల వెళ్తున్న స్వాములు దిగ్విజయంగా “ధర్మశాస్త దర్శనం’ పూర్తి చేసుకుని రావాలని ఆకాంక్షించారు నేతలు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి కందుకూర్ ఎంపీపీ మంద జ్యోతి పాండు అధ్యక్షులు అశోక్ గౌడ్ కొంతం జంగారెడ్డి జీఎస్ అంజిరెడ్డి భూమిరెడ్డి లక్ష్మణ్ యెగ్గిడి సత్తయ్య ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్ బీజేవైఎం అధ్యక్షుడు లింగం యాదవ్ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ బడంగ్ పేట కార్పొరేషన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుండె నాగార్జున బాబు సహా బీజేపీ బీజైవైఎం అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఆవాస్ యోజన కార్యక్రమాల్లో భాగంగా నల్లగొండ పట్టణంలో కేంద్ర మంత్రి పర్యటన

నల్లగొండ వార్త మిర్రర్ : పార్లమెంట్ ఆవాస్ యోజన కార్యక్రమాల్లో భాగంగా నేడు నల్గొండ పట్టణంలోని పానగల్ బైపాస్ నందు నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఫ్లైఓవర్ ను పరిశీలించిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు మంగళనాథ్ పాండే . మంత్రిని ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేయాలని ఇక్కడ ఉన్నటువంటి స్థానిక అధికారులు కోరడం జరిగింది. నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు కేంద్ర మంత్రి కి ఘన స్వాగతం పలికారు. నకిరేకల్ నుండి నల్గొండ మీదుగా నాగార్జునసాగర్ వైపు వెళ్తున్నటువంటి ఈ యొక్క నేషనల్ హైవే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులచే భారీ వ్యయం తో నిర్మాణం అవుతున్నటువంటి రోడ్డుని త్వరితగతిన పూర్తిచేయాలని అక్కడ ఉన్న అధికారులను నిర్వాహకులను మంత్రి మంగలనాథ్ పాండే ఆదేశించారు . అదేవిధంగా బీజేపీ ఆఫీస్ లో నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలు ఆ పై స్థాయి బాధ్యత గల నాయకులతోటి సమావేశం లో మంత్రి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ , బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ , నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు దాసోజు యాదగిరి చారి , రాష్ట్ర నాయకులు నూకల వెంకట్ నారాయణ రెడ్డి , నూకల నరసింహారెడ్డి, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ , బిజెపి నాయకులు నాగం వర్షిత్ రెడ్డి , మోర్చా రాష్ట్ర కార్యదర్శి పూతపాక సాంబయ్య , అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి , మండల అధ్యక్షులు వివిధ మోర్చాల పదాదికారులు తదితరులు పాల్గొన్నారు..



## సంస్థాన్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ గ్రామ చౌరస్తాలో రామాలయం ఆవరణలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి పూజ ఖర్చుల నిమిత్తం బిజెపి నేత ఉప్పల లింగస్వామి ద్వారా 10000/ రూపాయలు పంపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రేడ్డి నరసింహ, వార్డ్ నెంబర్ వంగరి రఘు, బద్దం యాదయ్య, వీరమల యాదయ్య,చిలువేరు వెంకటేష్, చిలువేరు శ్రీనివాస్, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, పెద్దగోనిగిరి గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు



## జూలపల్లి గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామపంచాయతీలో గ్రామ పర్యటన భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహనీయుడు రాజ్యాంగ రచయిత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ సంఘం యువకులు అడగడం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకురావడం జరిగింది గ్రామ యువకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ యువకులు పెద్దలు గ్రామ ప్రజానీకం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉదయ్ శేఖర్ సంజీవ్ మహేష్ సుధాకర్ రమేష్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## నూతన ఇంటిగ్రేటెడ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీలో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఆమనగల్ పార్టీ మండల అధ్యక్షుడు అర్జున్ రావు, మున్సిపాలిటీ కన్వీనర్ పత్యనాయక్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు తధితరులు పల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038